# సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యం

- అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న మ్యానిఫెస్టో
- సీఎం సహకారంతో అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి
- చిల్లర నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధిని కొనసాగిస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లి మండలంలో ప్రచారం
- ఘనస్వాగతం పలికిన ప్రజలు, నాయకులు

చిట్యాల (మొగుళ్లపల్లి), నవంబర్ 8 : రాష్ట్రంలో సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మొగళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లి, గుండ్లకర్తి, కాసులపాడు, మొట్లపల్లి, మెట్టుపల్లి, గుడిపహాడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్నారు. గ్రామస్తులు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలో అన్ని వర్గాలను ఆకట్టుకునేలా మ్యానిఫెస్టోను రూపొందించినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, నూతన గ్రామపంచాయతీలతో పల్లెలను సస్యశ్యామలంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సుపరిపాలన అందించడమే లక్ష్యంగా తండాలను నూతన పంచాయతీలుగా చేయడమే కాకుండా



గండ్రకు స్వాగతం పలుకుతున్న ప్రజలు, నాయకులు

జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జెండా, ఎజెండా లేని నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. మాయమాటలు చెప్పడం కాదని, ప్రజలకు ప్రతి పక్షాలు ఏం చేశాయో వివరించాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకట్లోకి వెళ్లడం ఖాయమని, బీఆర్ఎస్‌కు ఓటేస్తే రైతులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో గ్రామాల్లో తిరుగుతున్న వారిని ప్రజలు ప్రశ్నించాలని, ఆ పార్టీ పాలిత కర్ణాటకలో పరిస్థితి ఎలా ఉందో ఒక్కసారి అలోచించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 3 గంటల కరెంట్ కావాలా? బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న 24 గంటల కరెంట్ కావలా? రైతులు ఆలోచించాలన్నారు. రైతుల శ్రేయస్సు కోసం రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను కల్పించడమే కాకుండా రానున్న రోజుల్లో తెల్లరేషన్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమాతో పాటు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించనున్నట్లు చెప్పారు. అభివృద్ధి కొనసాగాలంటే ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ రావాలని, నియోజకవర్గ ప్రజలు అశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధిని కొనసాగిస్తానని గండ్ర వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాతాసంజీవరెడ్డి, జడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేశ్, మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి



చిట్యాల : కైలాపూర్‌లో జడ్పీటీసీ ప్రచారం



టేకుమట్ల; పూజలు చేస్తున్న నాయకులు



గణపురం చెల్పూర్‌లో శ్రేణుల ప్రచారం

# కొనసాగుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

చిట్యాల, నవంబర్ 8 : మండలంలోని భావుసింగ్‌పల్లి, కైలాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రచారంలో జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్‌రావు పాల్గొన్నారు. బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, సర్పంచులు నారాయణరావు, చింతల శ్వేతాసుమన్, నాయకులు అజ్మీరా కిరణ్‌నాయక్, చింతల సదానందం, కొడారి ఓదెలు, వేముల హరీశ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**టేకుమట్లలో..**

టేకుమట్ల : మండలంలోని వెంకట్రావ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు బుధవారం ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ముందుగా నల్ల పోచమ్మ గుడిలో కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గండ్ర ప్రియాంకరెడ్డి, వైశాలి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవి, మహిళా అధ్యక్షురాలు నల్ల సునీతరెడ్డి, నేరెళ్ల శ్రీను, పెరుమాండ్ల చంద్రకళామొగిలి, మంచాల మొగిలి, లింగారెడ్డి, ఐలయ్య, ఆది రఘు, రామారావు, వెంటేశ్వర్‌రెడ్డి, సారయ్య, లచ్చిరెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చెల్పూర్‌లో..**

గణపురం : మండలంలోని చెల్పూర్‌లో బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నూరి రమాదేవీ మధూకర్, రజియా, అల్లూరి శ్రీనివాస్, జెట్టి కనకరాజు, శ్రీనివాసరావు, రవీందర్, పొన్నం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి పట్టణంలో..**

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మున్సిపాలిటీలోని 16, 17, 22, 29వ వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, చుక్క బాలరాజు గౌడ్, భాస్కర్, సుధాకర్, భూమయ్య, రమేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగట్టుసింగారంలో..**

శాయంపేట : అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు మరోసారి అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టుసింగారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేసే నాయకులను గెలిపిస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో సాంబయ్య, పెంబర్తి వినయ్, శరబంధం, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్ : పట్టణంలో ప్రచారం



శాయంపేట : కొత్తగట్టుసింగారంలో..



మహిళకు బొట్టు పెట్టి ఓటడుగుతున్న గండ్ర జ్యోతి

# నిజానికి, అబద్ధానికి మధ్య ఎన్నికలివి..

- ఆరోపణలను నిరూపించగలరా?
- మచ్చలేని గండ్రను మళ్లీ గెలిపించాలి
- జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట, నవంబర్ 8 : నిజానికి, అబద్ధానికి మధ్య జరుగుతున్న ఎన్నికలివని. విజ్ఞులైన ఓటర్లు మంచీ చెడు ఆలోచించి మచ్చలేని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని శాయంపేట, పెద్దకోడెపాక గ్రామాల్లో బుధవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా శాయంపేట బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ తాము వైదొలిగిన పార్టీలోకి వచ్చిన నాయకుడు తమపై నిత్యం బురద జల్లుతూ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. తామేదో తప్పు చేశామని ప్రజలను మభ్యపెడుతున్నాడని, ఆరోపణలను నిరూపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే ఏం చేస్తుందో నిర్భయంగా ప్రజలకు చెబుతున్నామని, కానీ కాంగ్రెస్, బీజేపీలకు చెప్పేందుకు ఏమీ లేదన్నారు. మూడు గంటల కరెంటు ఇస్తే చాలన్న వారికి గుణపాఠం చెప్పాలన్నారు. శాయంపేట ప్రజల ప్రేమను జీవితాంతం గుర్తు పెట్టుకుంటానన్నారు. త్వరలోనే మధుసూదనాచారి ప్రచారంలో పాల్గొంటారని గండ్ర జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతు కు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, అశోక్, వంగాల నారాయణరెడ్డి, దైనంపెల్లి సుమ న్, అబ్బు ప్రకాశ్‌రెడ్డి, వావిలాల వేణు, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిక**

శాయంపేట టౌన్ బీజేపీ ఉపాధ్యక్షుడు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొడ్డు నాగరాజు, దుంపల శ్రీధర్‌రెడ్డి వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. శాయంపేటలో జరిగిన సభలో వారిని కండువాలు కప్పి పార్టీ ఆహ్వానించారు.

## భూపాలపల్లిలో తొమ్మిది నామినేషన్లు

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి అసెంబ్లీ స్థానానికి బుధవారం తొమ్మిది నామినేషన్లు దాఖలయ్యాయి. బీజేపీ నుంచి చందుపట్ల కీర్తిరెడ్డి, కాంగ్రెస్ నుంచి గండ్ర సత్యనారాయణరావు, తెలంగాణ సీపీఐ నుంచి బంగర సాంబయ్య, సీపీఐ(ఎంఎల్) నుంచి మారెపల్లి మల్లయ్య, బీఎస్పీ నుంచి గజ్జి జితేందర్, యుగతులసి నుంచి పొన్నం బుచ్చయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా అల్లం మహేశ్, సిరిపెల్లి రాజయ్య, ఆధార్ పార్టీ నుంచి తాళ్లపల్లి రమేశ్‌గౌడ్ నామినేషన్లు వేశారు. దీంతో ఇప్పటి వరకు మొత్తం 15 నామినేషన్లు దాఖలయ్యాయి.

**నేడు గండ్ర నామినేషన్**

బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం నామినేషన్ వేయనున్నారు. ముహూర్తం కలిసి రావడంతో దాఖలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో వెళ్లి నామినేషన్ వేయనున్నట్లు గండ్ర తెలిపారు.

## పత్తిపాకలో పోలీసుల అవగాహన సదస్సు

శాయంపేట, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు మద్యం పంపిణీ చే స్తే టోల్ ఫ్రీ నంబర్ 1950కి సమాచారం అందించాలని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ సూచించారు. మండలంలోని పత్తిపాకలో పోలీసుల ఆధ్వర్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై బుధవారం రాత్రి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ప్రలోభాలకు గురి కాకుండా వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా నేరాలకు పాల్పడితే దాని పర్యవసానం తీవ్రంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో శాయంపేట సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్, అన్ని పార్టీల కార్యకర్తలు, గ్రామ యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ధర్మారావుపేట అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

గణపురం, నవంబర్ 8 : బీఆర్ఎస్ ధర్మారావుపేట అధ్యక్షుడిగా ఆకుల రాజ్ కుమార్‌ను నియమించినట్లు భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆగమ్మ, ఆకుల తిరుపతి, శ్రీధర్, రవీందర్, ప్రకాశ్, విజేందర్, భాస్కర్, దామోదర్, వీరస్వామి, రవీందర్ రెడ్డి, రఘుపతి, రాజమౌళి, సుమన్, పాపయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం ఇస్తున్న పోలుసాని